## జాతకం

# నక్షత్రాలలో చేయదగ్గ పనులు

**అశ్వని :** గర్భాదానం, నామకరణం, రథారోహణం, పుర ప్రవేశం, కృషి, వైద్యం, చౌలం, బీజావాపం, మంత్రోప దేశం, గృహారంభం, యాత్ర, వర్తకం, వ్యవసాయం, ప్రయోగం, అన్నప్రాశన, పట్టాబిషేకం, వనప్రతిష్ఠ, వ్రాతపని, ఉద్యోగారంభం, క్రతువులు, ఉపనయనం, విద్యారంభం, వాస్తుకర్మలు, స్త్రీ సంపర్కం, చిత్రలేఖనం.

**భరణి :** యుద్ధారంభం, కొట్లాటలు, వధ, బంధనం, సాహసకర్మ, అగ్నికర్మలు, శస్త్రకర్మ, అనృతం, తాంత్రికం, జూదాలు, అభిచారకర్మ, దొంగతనం, మంత్ర పునశ్చరణ, బిల ప్రవేశం, సేవక స్వీకారం, ధనగ్రహణం.

**కృత్తిక :** అప్పుతీర్చడం, దుష్టకత్రృత్యాలు, ధనం దాచడం, ధాతువాదం, ఔషధసేవ, అగ్నిసంబంధ లోహకార్యాలు, పశువిక్రయం, ఓషధీకరణ, మంత్ర స్వీకారం.

**రోహిణి :** పుంసవనం, నామకరణం, వివాదం, చౌలం, సీమంతం, అన్నప్రాశన, ఉపనయనం, యజ్ఞయాగాదులు, శాంతి, పౌష్టిక కర్మలు, హోమ కర్మలు, వాస్తుకర్మలు, నూతన వస్త్రధారణ, ఆభరణ ధారణం, విద్యారంభం, పదవీ స్వీకారం, ఉపదేశాలు, గృహప్రవేశం, కృష్యారంభం.

**మృగశిర :** ప్రయాణం, ఉద్యోగారంభం, దేవతా ప్రతిష్ఠ, ఆభరణధారణ, సీమంతం, గృహారంభం, ఉపనయనం, అక్షరాభ్యాసం, వ్రతాలు, కృష్యారంభం, నాకరణం, వివాహం, చౌలం, విద్యారంభం.

**ఆర్ద్ర :** ఆయుధక్రియ, గర్భాధానం, ఈశ్వర ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం.

**పునర్వసు :** పదవీ స్వీకారం, సీమంతం, పుంసవనం, ఉపనయనం, అన్నప్రాశన, నామకరణ, ఆభరణ ధారణ, కర్ణవేధ, గృహారంభం, ఉద్యోగం, ఔషధ సేవ.

**పుష్యమి :** యానం, ఉపదేశం, వాహనం, గృహకర్మలు, సీమంతం, నామకరణం, కృషి, చౌలం, గృహప్రవేశం, యాత్ర, భృత్యస్వీకారం, అస్త్ర గ్రహణం, పట్టాబిషేకం, పూజారంభం, విద్యారంభం, నూతన ఆభరణ ధారణ, పశుసంగ్రహం, ఉపనయనం (వివాహానికి పనికిరాదు).

**ఆశ్లేష :** మాయ, అగ్నిప్రవేశం, యుద్ధ ప్రయాణం, అనృత ప్రసంగం, అస్త్ర వినోదం, వాదం, అభిచారక్రియ, నుయ్యి, తటాకం, మంత్రస్వీకారం.

**మఖ :** వివాహం, వాపీకూప తటాకాదులు, వివిధసర్ప మంత్రాలు, గయాది పితృతర్పణాలు, కర్ణవేధ, ఉపనయనం.

**పూ.ఫల్గుణి :** మంత్ర ప్రయోగం, అగ్నికర్మ, అస్త్ర విద్యాభ్యాసం, వాపీకూప తటాక ప్రతిష్ఠ, వృక్షస్థాపన, అక్షరాభ్యాసం, అభిఘాతకర్మ, శుత్ర సంహారం.

**ఉత్తర :** దేవతా ప్రతిష్ఠ, వివిధ భూషణ ధారణ, కృషి, చౌలం, వివాహం, వేద శాస్త్రారంభం, బీజావాపనం, ఉపనయనం, నాకరణం, చతుషష్టి కళాభ్యాసం, అన్నప్రాశన, రథారోహణం, సీమంతం, పుంసవనం, నూతన వస్త్రధారణ, దేవతాపూజ, వాపీకూప తటాకాదులు, ఉద్యోగారంభం, వాస్తుకర్మలు.

**హస్త :** వివాహం, ఆభరణధారణ, చౌలం, సీమంతం, అక్షరాభ్యాసం, యాత్ర, ఉద్యోగం, నూతన వస్త్ర ధారణం, నూతనాలంకారం, ధాన్య సంగ్రహణ, అన్నప్రాశన, గృహారంభం చేయవచ్చు. గృహప్రవేశం చేయరాదు.

**చిత్త :** చౌలం, ఉపనయనం, అన్నప్రాశన, నాకమకరణం, ఉద్యోగం, నాట్యారంభం, రథం, గుఱ్ఱం, ఏనుగుల శిక్షణలు, వైద్యం, అలంకరణలు, కర్ణవేధ, వ్యాపారం, గృహకర్మలు, వివాహం.

**స్వాతి :** గర్భాదానం, విద్యారంభం, కృషి, అన్నప్రాశన బీజావాపనం, అలంకారధారణ, వనప్రతిష్ఠ, నాకరణం, ఉపనయనం, పుంసవనం, నృత్యారంభం, అక్షరాభ్యాసం, సంగీతారంభం, వివాహానికి చాలా మంచిది.

**విశాఖ :** బీజావాపం, కృషి ప్రయత్నం, తటాక, కూప, సేతు, పరిఘాది ప్రవేశం, దిగుడు బావులు, వృక్షస్థాపన, లతాది స్థాపన, నిర్మాణం.

**అనూరాధ :** గృహప్రవేశం, ఆభరణధారణ, ఉద్యోగం, యాత్ర, ద్రవ్య ప్రసంగం, విద్యాభ్యాసం, చౌలం, అన్నప్రాశన, నామకరణం, ఉపనయనం, వివాహం.

**జ్యేష్ఠ :** యుద్ధం, శస్త్రం, దహనం, కత్తి, ధనుస్సు, మంత్రగ్రహణ, దుష్ట కృత్యాలు, పశు విక్రయం, దాసదాసీ స్వీకారం, శుత్రవిజయం.

**మూల :** యాత్ర, వివాహం, యజ్ఞ యాగాదులు, చౌలం, వైద్యం, వాపీ కూపాదులు, నామకరణం, గర్భాదానం, బీజావాపనం, తరుగుల్మాది ప్రతిష్ఠ, ఉపనయనం, ఆభరణ ధారణ, విద్యారంభం, పుంసవనం.

**పూర్వాషాఢ :** వాపీ, కూప ప్రారంభం, ధనుర్విద్యాభ్యాసం, నిధి, ద్రవ్య ప్రసంగం, గణిత శాస్త్రం, పశుసంగ్రహం, వేదాంతశాస్త్రం, అభిచార కృత్యం, బీజావాపనం, హింసార్ధక కర్మలు, ఋణ విమోచనం.

**ఉత్తరాషాఢ :** విద్యాభ్యాసం, అన్నప్రాశన, గృహకర్మలు, వాహనాలు, సీమంతం, నాకరణం, చౌలం, ఉద్యోగం, గర్భాదానం, దేవాగారం, ఆభరణం, ఉత్సవాలు, బీజావాపనం, వివాహాదులు.

**శ్రవణం :** విద్యాభ్యాసం, అలంకారం, గృహకర్మలు, అక్షరాభ్యాసం, అన్నప్రాశన, ప్రయాణం, కృషి, వైద్యం, చౌలం, ఉపనయనం, రాజ్యాభిషేకం, యజ్ఞయాగాదులు, కర్ణవేధనం, గర్భాదానం.

**ధనిష్ఠ :** ఉపనయనం, విద్యారంభం, యాత్ర, అలంకారం, వివాహం, పట్టాభిషేకం, అన్న ప్రాశన, వైద్యం, గృహకర్మలు, వాహనం, శాన్తికర్మలు, పశుక్రయ విక్రయాలు, గృహప్రవేశం, గర్భాదానం.

మీ సందేహాలని క్లుప్తంగా
(మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................

పుట్టిన తేదీ : ..................................

పుట్టిన సమయం : .............................

పుట్టిన ఊరు (మండలం) : ...................

ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

## 30-06-2013 నుండి 06-07-2013 రాశిఫలం



**మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం** (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

స్త్రీలతో ఉన్న పరిచయం వలన అల్లరిపాలు అవుతారు. మీ సంతానంలో ఒకరికి విదేశీ అవకాశం వస్తుంది. అవివాహితులకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాల్లో పాల్గొంటారు.



**వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥** (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

దైవచింతన పెరుగుతుంది. దగ్గరి బంధువులతో విరోధం. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంగీత విద్వాంసులకు, పాటలు పాడేవారికి మంచి అవకాశాలు వస్తాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేసేవారికి వేతనాలు పెరిగి గుర్తింపు లభిస్తుంది.



**మిథునం: మృగశిర 3, 4 పా॥ అర్ధ. పునర్వసు 1, 2, 3 పా॥** (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

ఆత్మరక్షణకు ఉపయోగపడే విద్యలు నేర్చుకుంటారు. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. స్పెక్యులేషన్ వ్యాపారస్తుల అంచనాలు నిజం అవుతాయి. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి.



**కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష** (హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో)

పుత్ర సంబంధమైన వ్యథ, ఋణదాతలతో విరోధాలు, చర్మ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. మీ బంధువులలో ఒకరికి ప్రమాదం జరుగుతుంది. విద్యార్థులు అనవసర విషయాల్లో పాల్గొని విద్యలో వెనకబడతారు.



**సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥** (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

శారీరక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. అజీర్ణం, వెన్ను నొప్పి, ఉష్ణ సంబంధ వ్యాధుల వలన బాధపడవలసి వస్తుంది. బంధుమిత్రులతో విరోధం తీవ్రస్థాయిలో వుంటుంది. సద్గురువును సందర్శిస్తారు.



**కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,** (టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)

దూరంలో ఉన్న ఒక ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. ఆధ్యాత్మిక బోధనలు వింటారు. గురువులు చెప్పిన విధంగా నడుచుకుంటారు. జీవితంలో ఒక గొప్ప మార్పుకు నాంది పలుకుతారు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరిగే సూచనలున్నాయి.



**తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥** (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

స్త్రీల కొరకు రహస్యంగా ధనం ఖర్చు చేస్తారు. రాజకీయ నాయకులకు చేదు అనుభవాలు ఎదురవుతాయి. కొన్ని బంధాలు త్రెంచుకోవాలన్నా వదలవు. ఇతరులకు మీరు ఇచ్చిన చెక్కులకు తగిన ధనం బ్యాంకులో వుండేవిధంగా జాగ్రత్తపడండి.



**వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట** (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. భూములపై ఆదాయం లభిస్తుంది. స్త్రీలు, వ్యసనాల కొరకు ధనం ఖర్చు చేస్తారు. రహస్య కార్యకలాపాల్లో పాల్గొంటారు. గుప్త రోగాలు బయటపడతాయి. కోర్టు సమస్యలు వాయిదా పడతాయి.



**ధనుస్సు: మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥** (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

వృత్తి వ్యవహారాల్లో వేగం పెంచుతారు. తొందరగా పనులు పూర్తిచేస్తారు. చిన్న విషయానికి కూడా కోపం, అసహనానికి గురవుతారు. ప్రజాసేవలో చురుగ్గా పాల్గొంటారు. శరీరానికి గాయాలు తగిలే అవకాశం ఉన్నది.



**మకరం: ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥** (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

నూతన పదవీ లాభం. ప్రభుత్వం ద్వారా ధనలాభం. ప్రభుత్వం ద్వారా జరుగవలసిన పనులు పూర్తి అగును. రాజకీయ నాయకుల అండదండలు లభిస్తాయి. వృత్తిలో మార్పుకు, ట్రాన్స్‌ఫర్లకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



**కుంభం: ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥** (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. గృహనిర్మాణం, భూమి కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగంలో పనిభారం అధికం అవుతుంది. వ్యాపార వ్యవహారాల్లో ఇతరుల జోక్యం వలన నష్టపోతారు.



**మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి** (దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

వారసత్వంగా రావలసిన చరస్థిరాస్తులు వస్తాయి. ఇన్సూరెన్సులు, చిట్‌ఫండ్స్ ద్వారా పెద్దమొత్తంలో ధనం చేతికి అందుతుంది. వ్యాపార అభివృద్ధికి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పెద్దవారి నుండి సహాయసహకారాలు లభిస్తాయి.